

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో

సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం..

ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు..

ప్రజలకు ఎమ్మెల్యే  సూచన




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 29 జూలై 2025 పేజీలు : 10


# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలి

ప్రతి శుక్రవారం ఫ్రైడే- డ్రై డే పక్కాగా నిర్వహించాలి.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పురోగతి సాధించాలి.





# నాగుల పంచమి భక్త జనులకు వరాల మయం

సుబ్రహ్మణ్యుడు మోక్ష కారకుడు,  ఆదిదేవతలకు నాగదేవతలకు అనుబంధం,,,,

శంకర కంఠాభరణం విష్ణు షయన ఆదిశేషువు,,,, కుండలిని స్వరూపం యోగ శక్తి మూలం,,,,

సంతాన కారకం నమ్మిన భక్తులకు కొంగు బంగారం నాగమ్మ,,,

మానవులకు నాగులకు ఆది నుంచి సంబంధం,,,, ప్రపంచం మూలమూలలో నాగదేవత ఆరాధనలు,,,

సనాతన ధర్మం నుండి హిందూ వాగ్దాయంలో పురాణ ఇతిహాసాలలో అన్ని జంతుజాతులకన్నా నాగుపాము కి ప్రత్యేక స్థానం మహిమలకు జానపద కథలకు నాగసర్పం లేని సన్నివేశాలు అసలే ఉండవు ప్రాముఖ్యత అపురూపత మై మాన్విత దృశ్యరూపాలకు నాగసర్పం ఉండాలిలేకుంటే ఆ పురాణ  ఇతిహాసాలు కానీ జానపద కథలు కానీ ఫాంటసీ కథలకు సర్ప పాత్ర లేకుంటే ఆ కథలకు ఆకర్షణ ఉండదని చదువుకున్న ...

## కొండాపూర్ రేవ్ పార్టీలో ఎంపీ కారు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్ వెలుగు చూసింది. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై ఎంపీ స్టిక్కర్ దర్శనమిచ్చింది. దీంతో పోలీసులు అవాక్కయ్యారు. రేవ్‌పార్టీ నిందితులకు రాజకీయంగా సంబంధాలు ఉన్నాయా అనేదానిపై పోలీసులు ఎంక్వైరీ చేశారు. స్టిక్కర్‌పై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అది నకిలీదని నిర్ధారించారు. టోల్ చార్జీ కట్టకుండా తప్పించుకునేందుకే కారుకు ఎంపీ స్టిక్కర్ వేసుకున్నట్లు గుర్తించారు. ఎంపీ స్టిక్కర్ ఫేక్ అని ఎక్సైజ్ అధికారులు తేల్చారు. సీజ్ చేసిన కారు అశోక్ నాయుడిదిగా గుర్తించారు. కొండాపూర్ ఎస్‌వీ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా.. దాడి చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా గంజాయి, ఎండీ ఎంఏ డ్రగ్, ఓజీ బోల్ట్, చరస్ డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న వారు ఏపీకి చెందిన వారిగా గుర్తించారు. అరెస్ట్ చేసిన వారిలో మంగళగిరి, విజయవాడ, కాకినాడ, రాజమండ్రికి చెందిన వారు ఉన్నట్లు గుర్తించారు. 2 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్ డ్రగ్, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్, 2 కార్లు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని విచారణ ముమ్మరం చేశారు.వీకెండ్ సందర్భంగా రేవ్ పార్టీని నిర్వహించింది అశోక్ నాయుడు అని పోలీసులు చెబుతున్నారు. రేవ్ పార్టీ సందర్భంగా రెండు కార్లను సీజ్ చేసిన పోలీసులు? అందులో ఒక ఫార్చ్యూనర్ కారుకు లోక్‌సభ ఎంపీ స్టిక్కర్ ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఆ కారులో ఎవరు వచ్చారు?? ఆ ఎంపీ పేరేంటి?? ఆయనే వచ్చారా లేక ఆ కారులో ఆయన బంధువులెవరైనా వచ్చారా?? అన్న అంశాలపై పోలీసులు దర్యాప్తు చేశారు. అశోక్ నాయుడికి రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. ఈ నేపథ్యంలో అది నకిలీ స్టిక్కర్‌గా తేల్చారు పోలీసులు.అయితే పార్టీ కోసం డ్రగ్స్‌ను డార్క్ వెబ్ ద్వారా కొనుగోలు చేశారని? పార్టీ మొదలైన పది నిమిషాల్లోనే అందరిని పట్టుకున్నామన్నారు ఎక్సైజ్ పోలీసులు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి



**కరీంనగర్ :** వన్నారం ఎంపీటీసీ పరిధిలో భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలందరూ బీజేపీ వైపు చూస్తున్నారని,బీజేపీ అభ్యర్థులను గెలుపుకు ప్రజల సహకరిస్తారని వారు అన్నారు.గ్రామంలో ని బూత్ కమిటీలను పరిశీలించారు,అందరూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. బీజేపీ కార్యకర్తలు అందరూ కూడా ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని,అన్ని గ్రామాల్లో సర్పంచ్ లుగా,వార్డ్ సభ్యులుగా పోటీ చేయాలని కోరారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఎవరికి పార్టీ టికెట్ లు వచ్చిన వారి గెలుపు కోసం పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంఛార్జ్ జాడి బాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,మండల కార్యదర్శి గుంట అశోక్,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు,సీనియర్ నాయకులు శేవాళ్ళ అక్షయ్,మాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు బత్తిని సాయి కృష్ణ, గుంట సంజీవ్, గంగరాజు, నాగం రమేష్ కట్టకోల మహేష్,కార్యకర్తలు బండారి లక్ష్మణ్ ,బండారి వినోద్ పులి శీను, వంశీ, అవునూరి నరేష్ కొండ్ర తరుణ్, వారాల అనిల్, వారాల శ్రీనివాస్ శంకర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రత, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి :** రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొత్తపల్లి జెడ్పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థుల కు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళల కు ఏదైనా ప్రమాదం ఉన్నట్లు యితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్నం తిరిగిస్తేనే దహన సంస్కారాలు

**మంచిర్యాల :** రామకృష్ణపూర్ కేంద్రంగా ఓ యువతికి సంబంధించిన విషాదకర ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మృతిచెందిన మహిళ (స్వస్థలం పెద్దపల్లి జిల్లా)కు గతంలో రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు ముద్దసాని సురేష్తో వివాహం జరిగింది. వివాహ సమయంలో 50 లక్షల నగదు, 30 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చినట్లు అమ్మాయి కుటుంబ సభ్యులు తెలిపారు. వివాహం తరువాత సురేష్ చేసిన కొన్ని అక్రమ కార్యకలాపాలు , కుటుంబ విభేదాల నేపథ్యంలో, అమ్మాయి తన తల్లి వద్దే జీవితం కొనసాగిస్తూ వచ్చారు.

## 25 ఏళ్ల యువకుడికి హార్ట్ ఎటాక్

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా తల్లాడకు చెందిన 25 ఏళ్ల రాకేష్, మృత్యువు నుంచి తనను తాను కాపాడుకోలేకపోయాడు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నాగోల్‌లో ఈ జరగరాని ఘోరం జరిగింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఎలక్ట్రానిక్ కార్ షోరూమ్‌లో రాకేష్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతడికి రోజూ షటిల్ ఆడే అలవాటు ఉంది. అలవాటు ప్రకారం, హైదరాబాదులోని నాగోల్ స్టేడియంలో ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి షటిల్ ఆడుతుండగా, గుండె పోటు వచ్చింది. దీంతో ఒక్కసారిగా కుప్పకూలాడు..ఏం జరిగిందో తెలియక తోటి స్నేహితులు దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చి లేపే ప్రయత్నం చేశారు.. అప్పటికే.. అతను స్పృహ కోల్పోయాడు.. వెంటనే.. హుటాహుటిన స్నేహితులు దగ్గర్లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

## బ్యాంకాక్ లో కాల్పులు

**హైదరాబాద్ :** థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కాల్పులు కలకలం రేపాయి. ఒక దుండగుడు జరిపిన కాల్పుల్లో ఐదుగురు మృతి చెందగా, అనంతరం అతడు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన చతుచక్ మార్కెట్ సమీపంలో చోటు చేసుకుంది. ఓర్ టు కో మార్కెట్‌లోకి ప్రవేశించిన దుండగుడు కాల్పులు జరపడంతో నలుగురు సెక్యూరిటీ గార్డులు, ఒక మహిళ ప్రాణాలు కోల్పోయారు.బ్యాంకాక్‌లో కాల్పుల ఘటన నేపథ్యంలో ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గత కొన్నేళ్లుగా బ్యాంకాక్‌లో దాడులు పెరుగుతున్నాయని తెలుస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం థాంగ్ జిల్లాలోని ఒక పాఠశాల సమీపంలో దుండగుడు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందడం గమనార్హం

## జనగామ ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలో కి రావాలి

– బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు



**చేర్యాల జూలై28(ప్రజాజ్యోతి):** ఇటీవల గాయపడ్డ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి రావాలని కోరుతూ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు సోమవారం తిరుపతి కి వెళ్ళి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ ప్రజల మదిలో నిలిచిన మహానేత పల్లా కోలుకొని ప్రజా సంక్షేమ కోసం ప్రజాక్షేత్రంలోకి త్వరగా తిరిగి రావాలని ఆ వెంకటేశ్వర స్వామివారిని వేడుకోవడం జరిగింది అని తెలిపారు.

## నానో యూరియా పై అవగాహన



**తొగుట జూలై28 (ప్రజా జ్యోతి):** తొగుట మండలం ఎరువుల డీలర్లు లకు నానో యూరియా పై అవగాహనా కల్పించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ డీలర్ లు అందరు నానో యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు .అదే విదంగా నానో యూరియా వలన కలిగే లాభాలను వివరించారు .అదే విదంగా ఎఫ్ పిఒ వెంకట్రావుపేట్ డీలర్ మాట్లాడుతూ గత సం కాలముగా రైతులు వాడు తున్నారని ,నానో యూరియా బాగా పని చెస్తుందని తెలిపారు .అదే విదంగా డీలర్ లు విధిగా బిల్లులు ఇవ్వాలని ,స్టాక్ బోర్డులు పెట్టాలని ,రోజు వారి అమ్మకం రిజిస్టర్ పెట్టాలని ,ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నడపాలని తెలిపారు కోరారు .ఈ కార్యక్రమంలో దుబ్బాక సహాయ వ్యవసాయ సంచాలకులు మల్లయ్య ,వ్యవసాయ అధికారి మోహన్ ,తొగుట మండల డీలర్ లు పాల్గొన్నారు .

## రోడ్డుప్రమాదంలో తెగిపడిన కాలు



చిన్నకోడూరు ప్రజా జ్యోతి 28 మండల పరిధిలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన వర్కుల్ రంజిత్ రోడ్డు ప్రమాదంలో తెగిపడిన కాలు హుటా హుటిన 108 వాహనంలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్ తరలించారు

# నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

**జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో**
**సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**
**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం..**
**ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు..**
**ప్రజలకు ఎమ్మెల్యే సూచన**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజు పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహశీల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్. పటాన్ చెరు.రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహశీల్దార్ లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహశీల్దార్ లు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్కుల పంపిణీ

**పి ఎం జె జె వై చెక్కుల పంపిణీ చేసిన టీజీజీవీబీ మేనేజర్ రాజేష్ కుమార్**



**ప్రజా జ్యోతి రేగోడ్బీజూలై(28):** మండల కేంద్రమైన రేగోడ్ లో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన బీమా చెక్కులను మేనేజర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురికి లబ్ధిదారులకు చెక్కులు అందించారు. మెతుకు వాణి, కొండాపురం సాయిలు, వడగామ చంద్రయ్య, చెట్టుకింద విట్టల్ ( మర్పల్లి ) తలారి సమ్మయ్య(దోసపల్లి ) బోయినీ దుర్గయ్య ( చౌదర్పల్లి), వీరు వివిధ కారణాల వల్ల చనిపోవడం జరిగింది. వీరందరూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రేగోడ్ లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (%ూవీజీజీద్%) సంవత్సరానికి 436/- బీమా చేసుకొని ఉండడం వల్ల బీమా రూపాయలు ఒక్కకొక్కరికి ?2లక్షలు వారి కుటుంబ సభ్యులకు( నామిని అకౌంటు లో) జమ చేయడం జరిగింది. బ్యాంకులలో ఉన్నటువంటి ఇన్సూరెన్స్ పథకాలను అందరూ వినియోగించుకోవాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ , భూమయ్య,క్యాషియర్ రాకేష్, ఉదయ్, సాయిలు మరియుఆర్బీఐ-సి ఎఫ్ ల్ రేగోడ్ కౌన్సిలర్స్ అజయ్ కుమార్, మహేశ్వర్ గౌడ్, రేగోడ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, కారోబర్ దత్తు,మరియు మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నారాయణఖేడ్ పట్టణంలో సిపిఐ నియోజకవర్గ మహాసభ విజయవంతం జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్.



**కల్హే ర్. 28.జూలై. ప్రజా జ్యోతి.** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బరిలో సి.పి.ఐ.దసంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో. సి.పి.ఐ.నియోజకవర్గ మహాసభను పార్టీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బరిలో ఉంటుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణం స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎలాంటి అభివృద్ధి లేకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన కావున నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికలలో మద్యానికి అమ్ముడుపోకుండా నిజమైన నికార్సైనా అయిన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రుబినాబేగం,దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి అశోక్ సిపిఐ నాయకులు పు ప్పల అశోక్ లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ రాము సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెయిటింగ్ హాల్ ప్రారంభించిన

**డెక్కన్ టోల్ వేస్ లిమిటెడ్ రీజినల్ హెడ్ వినీష్ కుమార్**




**జహీరాబాద్, జూలై 28( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తెలంగాణా కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలలోని జాతీయ రహదారి - 65 మహారాష్ట్ర/కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది ఇది సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ ఈ గ్రూప్ తన సిఎస్ఆర్ చొరవల ద్వారా సాను కూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది. సోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వినీష్ కుమార్ రీజినల్ హెడ్ ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే డాక్టర్ సంధ్యా రాణి (మునిపల్లి మెడికల్ ఆఫీసర్) ఓపిడి నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ మరియు మొత్తం ఆసుపత్రి అనుభ వాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు అందరికీ అందు బాటులో ఉండే, గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్ ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు, వైద్య సేవల కోసం ఎదురు చూసే వారికి మరింత సౌకర్యవంతమైన విశాలమైన మరియు రోగులకు అనుకూల మైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది మునిపల్లి మెడికల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**తాసిల్దార్ బి అశోక్.**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ప్రజలు తమ సమస్యలపై ఇస్తున్న దరఖాస్తులు తహసిల్దార్ అశోక్ స్వీకరిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని,ప్రజలు వారి సమస్యలు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. ప్రజావాణిలో 11 దరఖాస్తులు వచ్చినట్లు, సమస్య పరిష్కారమయ్యే విధంగా ఇస్తామని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**లి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి**

**జహీరాబాద్, జూలై 28( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో బూచినెల్లి మైనారిటీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు సాధారణ అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని, చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురు కాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనల్ జస్టిస్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక



తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయం ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న చలో సంగారెడ్డి' మహా ధర్నా

**జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపు**

**కల్హే ర్ /నారాయణఖేడ్,.28. జూలై. ప్రజా జ్యోతి.** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆగస్టు 1న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్ జాదవ్, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ అనంతసాగర్, ఎంపీపీఎస్ అనంతసాగర్ పాఠశాలలను సంఘ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మంగుబాయి మరియు శోభారాణి చేతుల మీదుగా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమస్యల పరిష్కారం కోసం 1 ఆగస్టు నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయమైన డిమాండ్లు పిఆర్సి రిపోర్టును బహిర్గతం చేసి 2023



జూలై నుండి అమలు చేయాలి, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలి, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి, డిఎడ్/బిఎడ్ అర్హత కలిగిన ఎస్జిటి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి, జిపిఎఫ్, టీఎస్‌జిఎల్ఐ, సరెండర్, పదవీవిరమణ బిల్లులు తక్షణమే క్లియర్ చేయాలి, గురుకులాలు, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, గంగామోహన్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడలిస్టుకు సన్మానించిన పద్మశాలి సంఘం.

**కల్హే ర్. 28.జూలై. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఉన్నత శిఖరాలలో అవరోహించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్లో ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ మొదటి స్థానం నిలిచి గోల్డ్ మెడల్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్న మలమంచి గురురాజ్ శర్మ సతీమణి శిల్పకు నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ కమిటీ బాధ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు సోమవారం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ మహిళలు మలమంచి శిల్పను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత



లక్ష్యాలు సాధించాలని కోరారు. పద్మశాలి సంఘం సభ్యులు చేసిన సన్మానం మమ్మల్ని ఎంతగానో ఆనందపరిచిందని గురురాజ్ శర్మ దంపతులు అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ కల్హే ర్ పార్టీమండల నాయకులు

మల్లారెడ్డి తుకారాం.



**కల్హే ర్ 28.జూలై ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలంలనికి బదిలీ పై వచ్చిన నూతన ఎస్సై ఎస్.మధుసూదన్ రెడ్డి గారి ని మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి తుకారాం గారి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ వేర్ సెట్టి,యుత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బి మచ్చేందర్, కల్హేర్ మండల ఎస్. సి. సేల్ అధ్యక్షులు బందరు సాయిలు, మాజీ ఎంపీటీసీ మాణిక్యం , రవి సెట్ , విఠల్ , గోవింద్ నాయక్, బేగరి సాయిలు, కృష్ణ , పోచయ్య, రాజేశ్వర్ గౌడ్,కేసి గోంద, మహేష్,నాగరాజు, సంగమేశ్వర్, పాల్గొన్నారు

## 29న సిర్గాపూర్ లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



**సిర్గాపూర్ జూలై 28(ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ లోని రైతు వేదిక కేంద్రంలో మంగళవారం నాడు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ సోమవారం తెలిపారు. 29తేదీ ఉదయం 10 గంటలకు ఉద్యానవన శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసేందుకు రైతులకు తగు సూచనలు, సలహాలు ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నారాయణఖేడ్ నూతన సబ్ కలెక్టర్‌గా ఎన్. ఉమా హారతి బాధ్యతల స్వీకరణ.



**కల్హే ర్/ నారాయణఖేడ్. 28. జూలై. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి కొత్తగా నియమితులైన సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నూతన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్‌కు సబ్ కలెక్టర్‌గా రావడం ఎంతో సంతోషంగా ఉందని,ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనకు సంప్రదించవచ్చు అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల సౌకర్యమే నా ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజా సేవలో పారదర్శకత, వేగవంతమైన స్పందన కోసం తాను పని చేస్తాను అన్నారు. నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క రైతుకు నాయకులకు ప్రజ లకు అందుబాటులో ఉంటానని నూతన కలెక్టర్ తెలిపారు

# నాగుల పంచమి భక్త జనులకు వరాల మయం





సుబ్రహ్మణ్యుడు మోక్ష కారకుడు,
ఆదిదేవతలకు నాగదేవతలకు అనుబంధం,,,,
, శంకర కంఠాభరణం విష్ణు షయన ఆదిశేషువు,,,,
కుండలిని స్వరూపం యోగ శక్తి మూలం,,,,
సంతాన కారకం నమ్మిన భక్తులకు కొంగు బంగారం నాగమ్మ,,,
, మానవులకు నాగులకు ఆది నుంచి సంబంధం,,,,
ప్రపంచం మూలమూలలో నాగదేవత ఆరాధనలు,,,

,, ప్రజా జ్యోతి రామాయంపేట జూలై 28 సనాతన ధర్మం నుండి హిందూ వాగ్దాయంలో పురాణ ఇతిహాసాలలో అన్ని జంతుజాతులకన్నా నాగుపాము కి ప్రత్యేక స్థానం మహిమలకు జానపద కథలకు నాగసర్పం లేని సన్నివేశాలు అసలే ఉండవు ప్రాముఖ్యత అపురూపత మై మాన్విత దృశ్యరూపాలకు నాగసర్పం ఉండాలిలేకుంటే ఆ పురాణ ఇతిహాసాలు కానీ జానపద కథలు కానీ ఫాంటసీ కథలకు సర్ప పాత్ర లేకుంటే ఆ కథలకు ఆకర్షణ ఉండదని చదువుకున్న తెలుసుకున్న విన్న చరిత్రలలో గమనిస్తాం నాగుల జననం పురాణ గాథ భాగవతంలో కనిపిస్తుంది సృష్టికితం%ఎ%డ్రి లాంటివాడైనా కశ్యప మహర్షి సంతానమే ఏటి విశ్వ జననం జనాభా అతనికి ఇద్దరు భార్యలు వినుత కద్రువ వారిలో పెద్ద భార్య వినుత రెండో భార్య కదువ వినుత కొడుకు గరత్మంతుడు మరో అతను సూర్యుని రథాన్ని నడిపేవాడు అనులుడు రెండో భార్యకు సంతానంగా జన్మించారు కానీ కదువ వినుతపై అసూయ కలిగి ఆమెని ఇబ్బంది పెట్టడానికి ఎన్నో పన్నాగాలు చేసేది అందులో భాగంగానే ఒకరోజు సూర్యుడురథంపై ప్రయాణిస్తున్న సమయంలో కదువ కావాలని వినుతతో పందెంకాయాలని ఒప్పించింది సూర్యుని రథానికి కట్టిన గుర్రాలు తోక నల్లగా ఉందని పందెంకాయాలని పెద్ద భార్యతో క దువ అన్నది వాస్తవంగా అక్కడ తెల్లటి గుర్రాలకు తెల్లటి తోకలే ఉండడం ఆ నిజాన్ని వినుత తెలిపింది కానీ కదువ నల్లతోకే ఉంది దీనిపై పందెం మరి నాటు ఉదయం చూడాలి నాకు ఒకవేళ నీవు ఓడిపోతే నీ కుమారుడు నీవు నాకు దాసిగా పని చేయాలి అన్నది సరే అని వినుత ఉదయం ఆ గుర్రం తోక నల్లగా ఉండడం తన సంతానమైన నాగులను గుర్రపు తోకకు తోక చుట్టుకోమని ఆదేశించింది నాగులు అందుకు ఒప్పుకోలేదు శాపవిస్తానని



బెదిరించడంతో ఒక పాము ఆ గుర్రపు తోకకు చుట్టుకున్నది ఈ దృశ్యంతో వినుత గరుత్మంతుడు వారి తల్లికి నాగులకు బానిసగా మారాడు ఇలా నాగులకు గరుక్మంతునికి పగ ఏర్పడింది 14 లోకాలలో నాగులకు పాతాళ లోకం నివాసంగా ఉంటుంది వేయి తలల శేషనాగు ఉంటాడు కర్కోటక తక్షక మొదలైన అతి విశ్వసర్పాలు ఎన్నో ఉంటాయని జానపద కథల్లో తెలపడం జరుగుతుంది మహాభారతంలో పరీక్షిత్తు ఒక ముని శాపంతో మరణించాలని దానికి తక్షకున్ని చేత కార్వాలని నిర్ణయించబడుతుంది దీని ప్రకారమే తక్షకుడు పరీక్షితును చంపివేశాడు అతని మనుమడు జనమేజేడు నాగులపై కక్ష కట్టి సర్పయాగం దీనిలో కొన్ని కోట్ల నాగులు మరణిస్తాయి శంకరుని మెడలో శేషనాగు విష్ణు యొక్క తల్పము ఆదిశేషుడు క్షేమంగా ఉంటాయి నాగులు తమ సంతానాన్ని పెంచుకొని మానవులోకానికి నాగలోకానికి అనుబంధంగా ఉన్నట్టు మనకి ఎన్నో కథలు తెలుపుతాయి కార్తికేయుడు కుమారస్వామి తన తండ్రిపై అలక తో సర్పరూపాన్ని ధరించి ఉండడంతో సుబ్రహ్మణ్యం ని సర్ప రూపంలోనే పూజిస్తున్నాం సుబ్రహ్మణ్యస్వామి సంతాన కారకుడే కాకుండా భక్తులకు అన్ని రకాల రక్షిస్తారని భక్తుల నమ్మకం ఇక మన చుట్టూ ఎంతో మనోహరంగా నాగుపాము రూపం కనిపిస్తుంది పాముల కాకుండా రాజసం దర్పం తోపాటు విలక్షణమైన నడవడితో ఉంటుంది దీని పడగ అద్భుతంగా విచ్చుకోవడమే కాకుండా ఎంతో మనోహరంగా కనిపిస్తుంది నాగుపాము తలపై కృష్ణ పాదాలు కలిగి ఉండడం ఖాళీయమడుగులో కృష్ణుడు నాట్యం చేసిన గుర్తులుగా చెబుతారు ఇళ్ల మధ్య పుట్టలు అడవుల్లో కొండల్లో పుట్టల్లో పాములు వివరిస్తాయి అనవసరంగా ఎవరిని కాటు వేయమని మృత్యువుకు ప్రతిరూపంగా కాలసర్పంగా చెప్తారు పల్లెటూర్లలో పొలాల గట్ల వెంబడి తిరుగుతూ పంటలు పాడు చేసే ఎలుకలు చీడపురుగులను రైతులకు మేలు చేస్తుందని అనాదినుండి మానవులు నాగుపామును దేవతగా పూజించి నైవేద్యాలు పెట్టడం భక్తితో పూజించడం తిరుగుతూ ఉన్నది మానవుల్లో దాగి ఉన్న యోగ శక్తి ఉందని కుండలిని రూపంలో నిద్రాణమై ఉంటుందని అదే జంట నాగుల రూపంలో ఉంటుందని దానిని యోగా శక్తితో ఉద్దీనం చేయడం వల్ల సెట్ చక్రాలు తెరుచుకొని అద్భుత మహిమానితునిగా మానవులు మారుతాడని ప్రతిరూపం నాగసర్పమే కావడం విశేషం ప్రతి దేవాలయంలో కుండలిని రూపం సర్పాలు ముడి వేసుకొని చెక్కబడి ఉండడం విశేషం గ్రామీణ ప్రాంతాలలో గ్రామదేవతలు కులదేవతలకు నాగుపాము శిరస్సై ఉండడం నాగజాతి విశిష్టత ఇంతకాలం తెలుస్తుంది ఒకే తలకాకుండా ఐదు తలల నుండి వెయ్యి తలల వరకు సర్పాలు ఉన్నట్టు దేవాలయాలలో పురాణాల్లో చెప్పబడింది నాగుల పంచమి భక్తులకు నాగసర్పాలకు అవినీబావ బంధాన్ని ఏర్పరిచింది అందుకే చల్లంగా చూడాలని తమను కాపాడాలని నాగసర్పాలకు ప్రత్యేకంగా ఆయా పుట్టలలో పాలు పోయడం ఘనంగా పూజ నిర్వహించడం జరుగుతుంది రామాయంపేట పట్టణంలో దుర్గమ్మ దేవాలయం వద్ద పాండవుల చెరువు కట్టపై ఉన్న నాగులమ్మ గుడి వద్ద పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పూజలు నిర్వహిస్తారు

## అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

**120 దరఖాస్తులు స్వీకరణ**

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి) 28 జూలై :** కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు.ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని భూ సమస్యలు - 50 , పెన్షన్ - 15 ఇందిరమ్మ ఇండ్లు - 18 ఇతర సమస్యలు - 37 దరఖాస్తులు ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ భుజంగరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**ప్రజావాణికి 54 దరఖాస్తులు ... జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



**సంగారెడ్డి , జులై 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజరాణి లకు ఫిర్యాదులను సమర్పించారు. కాగా రెవిన్యూ -15, పౌరసరఫరాలశాఖ 09, పంచాయత్ రాజ్ 09,డి ఆర్ డి ఓ 09, వివిధ శాఖలకు సంబంధించి 12, మొత్తంగా 54 ఫిర్యాదులు అందాయి. ప్రజా సంబంధిత అధికారులు పెండింగ్ లో ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజరాణి , జడ్పిసిఈఓ జానకిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మానసిక రుగ్మతలు దూరం

- కాశీ జ్ఞానసింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య
- మర్వెల్లిలో సామూహిక ఇష్టలింగ పూజ ప్రస్తావనము

**అందోలు, జూలై28, (ప్రజా జ్యోతి):** నిత్యం శివనామ స్మరణ చేయడం ద్వారా మానసిక రుగ్మతలు దూరమై మానవాళి సుభిక్షంగా ఉంటుందని కాశీ జ్ఞానసింహాసనాధీశ్వర వీరశైవ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు చంద్రశేఖర శివచార్య మహాస్వామి అన్నారు. మర్వెల్లిలోని శివపార్వతుల ఫంక్షన్‌హాలులో సోమవారం రాష్ట్ర వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు, పిసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. సంగమేశ్వర్ ఆధ్వర్యంలో సామూహిక ఇష్టలింగ పూజా ప్రస్తావనము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగద్గురు చంద్రశేఖర శివాచార్య భక్తులను ఉద్దేశించి శివతత్వంపై భక్తి ప్రవచనాలను అందజేశారు. శివనామం మనిషికి ప్రాణవాయువు వంటిదని, శివతత్వం విశిష్టత గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలన్నారు. శివనామ స్మరణతో మానసిక ప్రజలంతా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగు తారన్నారు. మానవ జీవితంలో ధర్మాన్ని ఆచరించడం ముఖ్యమన్నారు. శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక బలం లభిస్తుందన్నారు. శివనామ స్మరణ ద్వారా దుష్ట శక్తుల నుండి రక్షణ పొందవచ్చున్నారు. కావున పరమేశ్వరుని నామ విశిష్టతలను గుర్తించి మీ పిల్లలకు పుణ్యప్రదమైన మంచి పేర్లు పెట్టి, వారు




బుద్ధిమంతులై సన్మార్గంలో జీవిస్తూ ఆనందంగా ఉండేలా పెంచి పెద్ద చేయాలన్నారు. అనంతరం భక్తులు స్వామి ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సామూహిక ఇష్టలింగ పూజ ప్రస్తావనము కార్యక్రమంలో మహిళా భక్తులు చుట్టూ పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో 108 మల్లికార్జున శివాచార్యులు కౌలాస్, వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర నాయకులు శివశరణ్, పరమేశ్, జోగిపేట ఏయంసీ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు ఎస్. క్రిష్ణారెడ్డి, ఎస్.హెచ్ఎన్ వర్మ, డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ సిద్దన్న పాటిల్, మాజీ జెడ్పిటీసీ రాజేందర్‌పాటిల్, మాజీ ఎంపీపీ పత్రి విఠల్, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధానకార్యదర్శి వినయ్‌గౌడ్, యూత్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షుడు మల్లేశం, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజాతో పాటు తదితరులు పాల్గొన్నారు.ల

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలి
- ప్రతి శుక్రవారం ఫ్రైడే- డ్రై డే పక్కాగా నిర్వహించాలి.
- ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పురోగతి సాధించాలి.

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని ఎలకుర్తి ,ధనూరా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలన్నీ నిర్మూలనకు ఫాకింగ్ చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశు భ్రతపై దృష్టి సారించాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు



చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. నిరుపేదలకు సొంతింటి కళ సహకారం చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని క్షేత్రస్థాయిలో త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని బిల్లులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండల అధికారులు ఇంచార్జ్ ఎంపీడీవో రియాజుద్దీన్, ఎలకుర్తి సెక్రెటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోగినాథుడి గిరి ప్రదక్షిణకు భారీ స్పందన

**అందోలు, జులై 28, (ప్రజాజ్యోతి):** చారిత్రాత్మకమైన జోగిపేట పట్టణంలో జోగినాథుడి గుట్టపై వెలసిన జోడు లింగాల జోగినాథుడికి ప్రారంభించిన గిరి ప్రదక్షణకు భక్తుల నుండి భారీ స్పందన వస్తుంది. శ్రావణ సోమవారం సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణలో పాల్గొనుటకు సాంప్రదాయ దుస్తులను ధరించి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. 5 కిలోమీటర్ల మేర ఉన్న గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు శివనామ స్మరణ చేస్తూ భజన సంకీర్తనలు పాడుతూ



నడకను కొనసాగించారు. గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులు జోగినాథ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ ప్రాశస్త్యాన్ని చుట్టుపక్కల గ్రామాలకు మరింత విస్తరించేందుకు, ఆలయం వద్ద అవసరమైన సదుపాయాలతో పాటు, గిరి ప్రదక్షిణ ప్రయోజనాలను తెలియజేసేందుకు తగిన ప్రచారం జరిపించాలన్నారు. కార్యక్రమంలో వందలాది భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సహాయకర్యదర్శి గా సాతిని చిరంజీవి ఎన్నిక



**కల్హేర్ 28.జూలై.ట ప్రజా జ్యోతి.ఉ** ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా 4.వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా సహాయకర్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్. డిప్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సింలు గారికి,సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ ఉద్దీన్ గారికి,సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్,పి.అశోక్,దత్తు రెడ్డి మరియు ఏఐటీయూసీ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను

## బాబూ జగ్జీవన్ రాం కు జాగా ఇవ్వండి

-కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకై అధికారులకు విన్నపాలు



**అందోలు, జూలై 28, (ప్రజాజ్యోతి):** బాబు జగ్జీవన్ రాం విగ్రహ ఏర్పాటుకు కొరకు పట్టణంలో స్థలం కేటాయించాలని కోరుతూ జగ్జీవన్ రాం సేవా సమితి ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. జగ్జీవన్ రాం సేవా సమితి అధ్యక్షులు అజ్జిగల్ల నర్సింలు ఆధ్వర్యంలో అందోల్-జోగిపేట రెవెన్యూ డివిజన్ అధికారి ఏఓ సంధ్యారాణి, అందోల్ డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపాలిటీ అధికారి శ్రీధర్ లను సోమవారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ సేవ సమితి అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన జోగిపేట పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు, వెనకబడిన వర్గాల విజయ బావుటా అయిన బాబూ జగ్జీవన్ రాం విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటును అందించిన స్వతంత్ర సమరయోధుడు బాబూ జగ్జీవన్ రాం విగ్రహం జోగిపేటలో ఏర్పాటు చేయాలని నూతనంగా ఏర్పాటైన బాబూ జగ్జీవన్ రాం సేవా సమితి నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థల పరిశీలనకై అధికారులకు వినతి పత్రాలు కమిటీ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిపేట బాబు జగ్జీవన్ సేవాసమితి ఉపాధ్యక్షులు బుడ్డోల్ల భుజంగరావు, ధన్నారం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి జోగ్యల్ల రాజు, సలహాదారులు బుడ్డోల్ల లక్ష్మణ్, ముర్కగల్ల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**మునిపల్లి జూలై 28 (ప్రజాజ్యోతి):** మునిపల్లి మండలం మగ్దంపల్లి గ్రామ శివారులోని కోళ్ల ఫారం, మేళా సంఘం చౌరస్తాలోని హెూటల్ వద్ద ఎస్సై రాజేష్ నాయక్ రైడ్ చేశారు. మగ్దంపల్లిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.3,860 నగదు, ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ఫోన్లుబీ మేళా సంఘం వద్ద నలుగురు వ్యక్తుల నుంచి రూ.22,010 నగదు, నాలుగు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన చింతల వెంకటరామిరెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 28:** ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరి అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు మెదక్ జిల్లా శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా సోమవారం నాడు అందజేయడం జరిగింది. మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన గుండె నాగమ్మకు 60 వేల రూపాయలు,మర్కంటి మల్లమ్మకు 47 వేల రూపాయలు ఆసుపత్రి ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వరంగా ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమ కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా భార్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో బాధిత కుటుంబానికి వెంకటరామిరెడ్డి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు అయ్యగారి యాదగిరి, నర్సింలు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# హరీష్ వర్ధన్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత నవీన్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 28:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అనుచరుడు హరీష్ వర్ధన్ ను శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంప్ ఆఫీసులో సోమవారం నాడు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మృదుస్వభావి,సహచర మిత్రులు హరీష్ వర్ధన్ 100 సంవత్సరాలు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నవీన్ గుప్తా ఆకాంక్షించారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,ప్రియతమ నాయకుడైన ఆవుల రాజిరెడ్డికి చక్కని సేవలు అందిస్తున్న హరీష్ వర్ధన్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు.హరీష్ వర్ధ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,ఇసారపు రాజు గౌడ్, దానబోయిన కృష్ణ, ఆంజనేయులు,మహేష్ యాదవ్,సోను



తదితరులు ఉన్నారు.

# వేములు పోచమ్మ దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలి

**- చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ వినతి**

**చేర్యాల జూలై28(ప్రజాజ్యోతి) :** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో వేముల పోచమ్మ దేవాలయానికి బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ సిపిఐ చేర్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య నిత్యం వందలాది మంది భక్తులు దైవదర్శనానికి వస్తూ వెళ్తుంటారని, మట్టి రోడ్డు కావడంతో వర్షం పడితే అస్తవ్యస్తంగా మారి నడవాలంటే నరకయాతన పడుతున్నారని తెలిపారు. భక్తులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మూడు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. దీనిపై తహసీల్దార్ దిలీప్ నాయక్ స్పందించి వీలైనంత త్వరగా ఆర్ అండ్ బీ, పంచాయత్



రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తహసిల్దార్ కు గ్రామస్తులు, సిపిఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిరాం భద్రయ్య, పొన్నబోయిన ప్రభాకర్, బింగి రాజు, పుల్ల కుమార్, నర్సిరెడ్డి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువసేన యూత్ సభ్యులు

**తొగుట జులై 28( ప్రజా జ్యోతి):** రాంపూర్ గ్రామంలో గత రెండు నెలల క్రితం గ్రామానికి చెందిన జంగిటి రాములు అనారోగ్యంతో మృతి చందారు. ఆ విషయం తెలుసుకుని యువసేన యూత్ సభ్యులూ ఆ కుటుంబాన్నికలిసి పరామర్శించి యువ సేన యూత్ తరుపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. యువసేన యూత్ సభ్యులూ



మాట్లాడుతూ రాంపూర్ గ్రామంలో పేద కుటుంబాలాకు అలాగే నిరుపేద స్కూలు గతంలో కూడా ఎన్నో సేవలు చేశారు. ఇకముందు కూడా నిరుపేద కుటుంబాలకు మా వంతు సాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రవీందర్ కోశాధికారి స్వామి, మల్లేశం మరియు సభ్యులు పాల్గొనడం

## ప్రజావాణికి 18 ఫిర్యాదులు

**స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పి.ఎస్.మహేందర్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని ఒకరి మృతి

**ఇరువురికి తీవ్ర గాయాలు**

**ఎస్సై నారాయణ గౌడ్.**



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని పల్టీ కొట్టి వరి పొలంలో పడగా కార్లో ఉన్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇరువురు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపినట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ నుండి చేగుంట వైపు వెళుతున్న ఎర్టి కారు టీఎస్ 10 ఈ బి 6336 మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా 33 కెవి కరెంట్ స్తంభానికి ఢీకొనగ అందులో ఉన్న చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జస్వంత్(18) అక్కడికక్కడే మృతి చెందాలని, అలాగే అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్, చాకలి రాము తీవ గాయాలతో అపార ఉండగా వీరిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కర్రే రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భవిష్యత్తు లక్ష్యంగా విద్యను అభ్యసించాలి

**- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి**
**- చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**
**- ఎస్ఐ కృష్ణరెడ్డి**




**జగదేవపూర్: జూలై 28(ప్రజాజ్యోతి)** భవిష్యత్తు లక్ష్యంగా విద్యార్థినిలు విద్యను అభ్యసించాలని ఎస్ఐ కృష్ణరెడ్డి అన్నారు. సోమవారం జగదేవపూర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో షీ టిమ్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని చెప్పారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ స్రవంతి,మరియు అధ్యాపకులు ఏఎస్ఐ రమణారెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లో మహేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అత్తను హతమార్చిన అల్లుడు



**చేర్యాల (మద్దూరు) జూలై 28(ప్రజాజ్యోతి):**కుటుంబ కలహాలకారణంగా అల్లుడు కత్తులతో అత్తను చంపిన సంఘటన మద్దూరు మండలంలోని బంజర గ్రామంలో చోటు చేసుకుంది. .గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా మృతురాలు జంగిలి వజ్రమ్మ కూతురికి అల్లుడు మహేష్ కు మధ్య తగాదాలు చోటుచేసుకున్నాయి.కొన్ని రోజుల క్రితం భర్త తనను కొట్టాడని మద్దూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.పెద్ద మనుషుల సమక్షంలో రాజి కుదుర్చుకొని భవాని తన భర్త ఇంటికి వెళ్ళిపోయింది.సోమవారం ఉదయం జక్కుల మహేష్ తన సోదరుడు హరీష్ తో కలిసి బంజర గ్రామానికి వచ్చిన క్రమంలో అత్త అల్లుడి మధ్య గొడవ పెద్దదవడంతో కత్తులతో వజ్రమ్మ పై దాడిచేసి దారుణంగా హత్య చేశారు.ఈ హత్య ఘటనతో గ్రామంలో కలకలం రేపడంతో విషాదఛాయలు నెలకొన్నాయి.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు



**చేర్యాల జూలై28(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని డిసిసి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా డిసిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు,20 మంది యువ బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు.ప్రతాప్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేర్యాలలో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా విజయం సాధించడం ఖాయమని మాట్లాడారు. ప్రజాపాలనకు యువత ఆకర్షితులై పార్టీ లో చేరినట్లు తెలిపారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,ఆడెపు చంద్రయ్య,పాల లక్ష్మి నారాయణ,ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు బందీగా రాకేష్ కృష్ణన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు నీలం సన్నీ, తాటికొండ సదానందం,ఖలీం పాష,పట్టణ నాయకులు,బాతేపు అరవింద్, హరీష్, భాను, ప్రసాద్, కోడల రాజేష్, అరవింద్, సోను, హర్షవర్ధన్, బాలరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేటకు శారదాంబ మాత విగ్రహం బహుకరణ,,

**౦ మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 28:** శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి.వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఆలయంలో ప్రతిష్టించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం కు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియుబగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

## అందమైన చేతిరాత అందరికీ సాధ్యమేలి.

**మనోవికాస నిపుణుడు గ్రాఫాలజిస్ట్ ఎజాస్ అహ్మద్.**



**జగదేవపూర్: జూలై 28(ప్రజాజ్యోతి)** అందమైన చేతి వ్రాతతో క్రమశిక్షణ అలవడుతుందని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి సహకరిస్తుందని ప్రముఖ సిఫాలజిస్ట్ అవి మనోవికాస నిపుణుడు అహ్మద్ తెలిపారు .సోమవారం మండలంలోని ఇటిక్యాల పీఎం శ్రీ పాఠశాలలో ఆయన విద్యార్థులకు అందమైన చేతిరాతపై శిక్షణనిచ్చారు. చేతిరాత అందంగా ఉంటే జీవితంలో బాగా రాణించే వీలుంటుందని చేతిరాత అందంగా లేని మన జాతిపిత మహాత్మా గాంధీ లాంటివారు ఎంతో విచారించే వారని ఏజాస్ అహ్మద్ అన్నారు. చేతి రాతను బట్టి మనస్తత్వాన్ని కూడా అంచనా వేయవచ్చు అని అన్నారు అక్షరం అంటే క్షరము లేనిది అని, బాగా చదవడంతో పాటు అందంగా రాయగలిగితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు ప్రస్తుత సాంకేతిక విప్లవ యుగంలో కూడా చేతితో రాసిన రాతకు ఒక ప్రత్యేకత ఉంటుందని అందుకే చేతిరాతపై దృష్టి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం మాధవరెడ్డి మాట్లాడుతూ అందంగా ఉంటే మంచి మార్కులు సాధించడంతో పాటు ఏకాగ్రత సృజనాత్మక త అలవడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్యామయ్య, రేణుక, శ్రీధర్, లక్ష్మయ్య, కృష్ణ కిషోర్, రవి, ప్రసన్నలక్ష్మి, నగేష్, శ్రీశైలం మహాలక్ష్మి,వనజ ,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.